<u>**ఢిల్లీ లో ఆఫ్రికన్ విద్యార్థి Mr. మాసుంద కితాడ ఓలివర్ మృతి పై ప్రకటన**</u>

మే 25, 2016

ఆఫ్రికన్ HOMs చేసిన ప్రకటనను మేము చూసాము. ఢిల్లీ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఆఫ్రికన్ విద్యార్థి Mr. మాసుంద కితాడ ఓలివర్ మృతి నిజంగా చాలా దురదృష్టకరం మరియు మేము ఈ ఘటనను నిర్ద్వందంగా ఖండిస్తున్నాము.

ఆఫ్రికా తో సంబంధాలను చూస్తున్న కార్యదర్శి (ఆర్థిక సంబంధాలు) శ్రీ అమర్ సింహ్ నిన్న ఆఫ్రికన్ డిప్లొమటిక్ కోర్స్ డీన్ మరియు ఎరిత్రేయ అంబాసిడర్ తో సహా, ఒక ఆఫ్రికన్ HOMs బృందాన్ని కలిసారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే, MEA ఢిల్లీ పోలీసు తో సంపర్కం లోకి వచ్చిందని మరియు ఢిల్లీ పోలీసు వెంటనే తన విచారణ మొదలు పెట్టిందని ఆయన వారికి వివరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకోగా, ఒకరు పరారీలో వున్నారు. ఈ విషయంలో న్యాయం తప్పకుండా జరిగేలా మేము చూస్తాము మరియు ఈ దాడికి బాధ్యులైన వారికి కఠిన శిక్ష ఇవ్వబడుతుంది.

అన్నీ నేరచర్యలు జాతి పరంగా ప్రేరెపించబడ్డవిగా చూడకూడదని కూడా కార్యదర్శి (ER) అన్నారు. భారత్ లో వేల మంది ఆఫ్రికన్ విద్యార్థులు తమ చదువును ఏ ఇబ్బంది లేకుండా కొనసాగిస్తున్నారు. భారత ప్రభుత్వం విదేశీ విద్యార్థులతో, ముఖ్యంగా భారత్ చారిత్రాత్మకంగా దగ్గరి బంధం కలిగివున్న ఆఫ్రికా నుండి వచ్చిన విద్యార్థులతో, తన బంధానికి ఎంతో విలువనిస్తుంది. భారత్ స్వాగతమిచ్చే తమ గృహంలా ఆఫ్రికన్ విద్యార్థులు కనుగొంటూ వుండేలా మరియు ఇటువంటి దురదృష్టకర సంఘటనలు మరలా జరగకుండా వుండేలా మేము నిర్ణాయక చర్యలు తీసుకుంటాము.

ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆఫ్రికన్ దేశాల హెడ్స్ ఆఫ్ మిషన్స్ ను కలిసి ఆఫ్రికన్ నాగరికుల సంక్షేమం మరియు భద్రతపై ప్రభుత్వ మద్దతు గూర్చిన హామీ ఇవ్వాల్సిందిగా ఆమె విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ వి.కె. సింగ్ కు చెప్పారు. మెట్రో నగరాలలో వున్న ఆఫ్రికన్ నాగరికులతో కూడా జనరల్ వి.కె. సింగ్ సమావేశమయి వారి సంక్షేమం మరియు భద్రత పై హామీ ఇస్తారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను వారి కమిషనర్ ఆఫ్ పోలీసులను ఈ సమావేశాలలో పంపవలసిందిగా మేము కోరుతాము.

న్యూ ఢిల్లీ
మే 25, 2016